www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -120 గురువారం 11 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## జర్నలిస్టులకు రక్షణ లేదా?

: కేటీఆర్



2లో.

జర్నలిస్టుల పట్ల పోలీసుల వైఖరిని ఖండించిన కేటీఆర్

బల్కంపేటలో మహిళా జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం

ఓయూలో రిపోర్టర్ గల్లా పట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపాటు

# హైవేస్ పై ఫోకస్

## రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష

భూపరిహారంలో మానవీయ కోణంలో నిర్ణయాలు తీసుకోండి

సమన్వయంతో ముందుకు

రెండు నెలల్లో హైదరాబాద్-విజయవాడ విస్తరణ పనులు




**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:** జాతీయ రహదారులకు భూ సేకరణ విషయంలో మానవీయ కోణంలో వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. నిబంధనల ప్రకారం ఎంత ఎక్కువ పరిహారం వస్తుందో అంత రైతులకు దక్కేలా చూడాలన్నారు. తెలంగాణలో భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్ హెచ్ఏఐ) పరిధిలో రహదారుల నిర్మాణానికి ఎదురవుతున్న సమస్యలపై డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు.?

మిగతాది 2లో...

## రాజ్యసభ ఎంపీగా అవకాశమివ్వాలి

: వీహెచ్



2లో.

లోక్ సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ టిక్కెట్ ఇస్తే గెలిచేవాడినని వ్యాఖ్య

టిక్కెట్ విషయంలో తనకు అన్యాయం జరిగిందన్న వీహెచ్

రుణమాఫీ ప్రకటించినందుకు సీఎంకు థ్యాంక్స్ చెప్పిన కాంగ్రెస్ నేత

తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించాలన్న వీహెచ్

## ఫోన్ ట్యాపింగ్ బాధితుల పేర్లు ఫొటోలు వెల్లడించవద్దు

### హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి::** ఫోన్ ట్యాపింగ్ విషయంలో సంయమనం పాటించాలని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పలు కీలక సూచనలు చేసింది. వ్యక్తిగత జీవితాల్లోకి వెళ్లి అనవసర రాద్దాంతం చేయొద్దని, జడ్జిలు, వారి కుటుంబ సభ్యుల పేర్లు బహిర్గతం చేయొద్దని స్పష్టం చేసింది. ఫోన్ నంబర్లు, ఫొటోలు బహిర్గతం చేయొద్దని సూచించింది. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 23కి వాయిదా వేసింది.రాజకీయ నేతలతో పాటు జడ్జిల ఫోన్లు ట్యాప్ చేశారని పత్రికల్లో కథనాలు రావడంతో ఫోన్ ట్యాపింగ్ కేసును హైకోర్టు సుమోటోగా స్వీకరించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం కౌంటరు దాఖలు చేసింది. కేసు విచారణ జరుగుతోందని, నిందితులను అరెస్టు చేసినట్టు కౌంటర్‌లో పేర్కొంది. పలువురు పోలీసు అధికారుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్టు తెలిపింది. ఈ వ్యవహారంపై బుధవారం మరోసారి హైకోర్టు విచారణ చేపట్టింది.





2లో.

## రైతు భరోసా అమలుపై దృఢ సంకల్పం

ఉప ముఖ్యమంత్రి భట్టి

వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం

ఖమ్మంలో ప్రజాభిప్రాయసేకరణ

రైతుల సూచనలపై అసెంబ్లీలో చర్చ

: పొంగులేటి

అన్నదాతను ఆదుకోవడమే ధ్యేయం: తుమ్మల

## 15 మంది ఐపీఎస్‌ల బదిలీ..





**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:** తెలంగాణలో 15 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. శాంతిభద్రతల అదనపు డీజీపీగా మహేశ్ భగవత్ బదిలీ అయ్యారు. హోంగార్డులు, ఆర్గనైజేషన్ అదనపు డీజీగా స్వాతిలక్రా, గ్రేహౌండ్స్ ఏడీజీగా స్టీఫెన్ రవీంద్ర నియామకమయ్యారు. పోలీస్ పర్సనల్ అదనపు డీజీగా విజయ్‌కుమార్‌ను నియమించింది. పోలీస్ సంక్షేమం, క్రీడల అదనపు డీజీగా విజయ్ కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది.%టీజీఎస్పీ బెటాలియన్ అదనపు డీజీగా సంజయ్ కుమార్ జైన్, రాచకొండ పోలీస్ కమిషనర్‌గా సుధీర్‌బాబు, ఏసీబీ డైరెక్టర్‌గా తరుణ్ జోషి, మల్టీజోన్-1 ఐజీగా ఎస్ చంద్రశేఖర్‌రెడ్డి, రైల్వే, రోడ్‌సేఫ్టీ ఐజీగా కే రమేశ్ నాయుడు, మెదక్ ఎస్పీగా ఉదయ్ కుమార్‌రెడ్డి, వనపర్తి ఎస్పీగా ఆర్ గిరిధర్‌ను బదిలీ చేసింది. హైదరాబాద్ ఈస్ట్‌జోన్ డీసీపీగా బీ బాలస్వామి, వెస్ట్‌జోన్ డీసీపీగా జీ చంద్రమోహన్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీగా రక్షితమూర్తి నియమిస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

# నిధుల సమీకరణకు భూముల తాకట్టా

## రేవంత్ సర్కార్ పై కెటిఆర్ మండిపాటు

### ఇది ఒక మతిలేని చర్య వెంటనే ఈ ప్రతిపాదన విరమించుకోవాలి



**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:** రాష్ట్ర ఆర్థిక రంగాన్ని సరిగ్గా నడపడం చేతకాని రేవంత్ సర్కార్ ఇప్పుడు నిధుల సమీకరణకు ఒక ప్రమాదకరమైన మార్గం ఎంచుకుందని బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ పరిశ్రమల శాఖకు చెందిన 20 వేల కోట్ల విలువైన 400 ఎకరాల ప్రభుత్వ భూములను ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలకు తనఖాపెట్టి రూ.10 వేల కోట్లు సమీకరించాలని భావిస్తున్నట్టు సమాచారం ఉందని మండిపడ్డారు. దీనికి మధ్యవర్తిగా ఒక మర్చంట్ బ్యాంకర్‌ను పెట్టి వారికి రు.100 కోట్ల కమీషన్ ఇచ్చేందుకు సిద్ధమైందని మీడియాలో కథనాలు వస్తున్నాయని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.-'ఈ మతిలేని చర్య వల్ల తెలంగాణ ప్రగతి శాశ్వతంగా కుంటుపడి, కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాక, ఉద్యోగాలు రాక, మన బిడ్డలకు కొలువులు రాకుండా పోయే ప్రమాదం ఉంది. కోకాపేట, రాయదుర్గం వంటి ప్రాంతాల్లోనే ఎక్కువగా ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. అలాంటి చోట 400 ఎకరాలు ప్రైవేట్ సంస్థలకు తనఖా పెట్టడం అనాలోచిత చర్య. అసలే గత ఏడు నెలలుగా రాష్ట్ర పారిశ్రామికరంగం స్తబ్దుగా ఉంది. కొత్తగా పెట్టుబడులు రావడం లేదు. ఉన్న కంపెనీలు కూడా సరైన ప్రోత్సాహం లేక పక్కచూపులు చూస్తున్నాయి. ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కొరకు పరిశ్రమలకు ఇచ్చే భూములు తాకట్టు పెడితే.. కంపెనీలకు ఏమిస్తారు? కొత్తగా మన యువతకు ఉద్యోగాలు ఎట్లా వస్తాయి?' అని కేటీఆర్ ధ్వజమెత్తారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# హైవేస్ పై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం నుంచి సహకారం ఉన్నా భూ సేకరణ ఎందుకు ఆలస్యమవుతోందని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూములకు ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలు తక్కువ ఉండడం, మార్కెట్ ధరలు ఎక్కువగా ఉండడంతో భూములు ఇచ్చేందుకు రైతులు ముందుకు రావడం లేదని కలెక్టర్లు తెలిపారు. స్పందించిన ముఖ్యమంత్రి తరతరాలుగా వస్తున్న భూములను రైతులు శాశ్వతంగా కోల్పోతున్నారనే విషయాన్ని గుర్తించాలన్నారు. కలెక్టర్లు రైతులతో పిలిచి మాట్లాడి వారిని ఒప్పించాలని సూచించారు.
రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) దక్షిణ భాగం, ఉత్తర భాగం వేర్వురుగా చూడొద్దని, ఆ రెండింటికి కలిపి ఒకే నెంబర్ కేటాయించాలని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరగా, ఆయన సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఆ ప్రక్రియకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఎన్ హెచ్ఏఐ మధ్య త్రైపాక్షిక ఒప్పందం (ట్రైపార్టియేట్ అగ్రిమెంట్) కుదుర్చుకోవాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. వెంటనే దానిని పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగంలో భూ సేకరణలో ఉన్న ఆటంకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అలైన్ మెంట్ విషయంలో పొరపడి కొందరు రైతులు కోర్టును ఆశ్రయించారని, దాంతో హైకోర్టు స్టే ఇచ్చిందని యాదాద్రి భువనగిరి కలెక్టర్ హన్మంత్ కె.జెండగే తెలిపారు.
స్టే తొలగింపునకు వచ్చే శుక్రవారం నాటికి కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో ఖమ్మం జిల్లాలో భూ సేకరణ పరిస్థితి ఏమిటని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఖమ్మం సమీపంలోని విలువైన భూముల గుండా రహదారి పోతుందని, పరిహారం విషయంలో రైతులను ఒప్పిస్తున్నామని ఖమ్మం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తల్లాడ-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ రహదారి పనులు సాగుతున్నందున, ప్రస్తుతం ఖమ్మం నుంచి అశ్వారావుపేట వరకు ఉన్న జాతీయ రహదారిని రాష్ట్ర రహదారిగా మార్చుకోవాలని ఎన్ హెచ్ఏఐ అధికారులు సూచిస్తున్నారని, దానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, జాతీయ రహదారిగానే దానిని కొనసాగించాలని మంత్రి తుమ్మల అభిప్రాయం వ్యక్తం చేశారు.
అనంతరం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ నాగ్ పూర్-విజయవాడ కారిడార్ లో భాగంగా నిర్మిస్తున్న రహదారిలో పెద్ద గ్రామాలున్న చోట సర్వీసు రోడ్లు నిర్మించాలని, రైతులు పొలాలకు వెళ్లేందుకు వీలుగా అవసరమైన చోట్ల అండర్ పాస్ లు నిర్మించాలని ఎన్ హెచ్ఏఐ అధికారులను కోరారు. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి బదులిచ్చారు. జాతీయ రహదారుల వెంట వ్యవసాయ వాహనాలు, రైతులు వినియోగించుకునేలా గ్రావెల్ రోడ్లు నిర్మించాలనే ప్రతిపాదన సమీక్షలో వచ్చింది. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుంటామని ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు సభ్యుడు అనిల్ చౌదరి తెలిపారు. గ్రావెల్ రహదారి నిర్మించడం వలన రైతులకు ఉపయోగపడడంతో పాటు భవిష్యత్తులో రహదారి విస్తరణకు ఇబ్బందులు ఉండవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.
ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల, విజయవాడ-నాగ్ పూర్ కారిడార్ రహదారులకు సంబంధించి అటవీ శాఖ భూముల బదలాయింపు సమస్య సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి వచ్చింది. స్పందించిన ముఖ్యమంత్రి అటవీ భూములకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములు కేటాయించాలని నిజామాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లకు సూచించారు. ఈ విషయంలో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములను అటవీ శాఖకు బదలాయించి అటవీ శాఖ భూములను తీసుకొని రహదారుల నిర్మాణానికి ఉన్న ఆటంకాలను తొలగించాలని ముఖ్యమంత్రి సూచించారు. వివిధ శాఖల పరిధిలోని యుటిలిటీస్ తొలగింపునకు సంబంధించి చెల్లింపులు వేగవంతం చేయాలని, ఏవైనా సమస్యలుంటే ఎన్ హెచ్ఏఐతో సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ -మన్నెగూడ రహదారి పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. అందుకు ఎన్‌హెచ్ ఏఐ అధికారులు అంగీకరించారు.
హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి ఆరు వరుసల విస్తరణ పనులకు భూ సేకరణ పూర్తయినందున వెంటనే పనులు చేపట్టాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్టు మెంబర్ అనిల్ చౌదరిని కోరారు. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని ఆయన బదులిచ్చారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి శేషాద్రి, సీఎంవో అధికారులు మాణిక్ రాజ్, చంద్రశేఖర్ రెడ్డి, షానవాజ్ ఖాసిం, మౌలిక వసతుల సలహాదారు శ్రీనివాసరాజు, ఎన్ హెచ్ఏఐ ప్రాంతీయ అధికారి రజాక్, పీసీసీఎఫ్ డోబ్రియల్, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరిచందన, జాయింట్ సెక్రటరీ హరీష్, మెదక్, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం,

# ఓయూలో మీడియాపై పోలీసుల దాడి

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
ఉస్మానియా విశ్వవిద్యాలయం మెయిన్ లైబ్రరీ వద్ద మీడియా ప్రతినిధుల పట్ల పోలీసులు దురుసుగా వ్యవహరించారు. డిఎస్‌సి అభ్యర్థుల ఆందోళనను కవరేజీ కోసం వెళ్ళిన రిపోర్టర్ పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారు. విలేకరి చొక్కాపట్టుకొని లాక్కెళ్ళారు. తను జర్నలిస్టునని, తన పని తాను చేసుకుంటున్నానని, మీ పని మీరు చేసుకోవాలని చెబుతున్నా పట్టించుకోకుండా పోలీసులు ఆ రిపోర్టర్‌ను బలవంతంగా పోలీసు వాహనంలో ఎక్కించి పోలీసులు తమ పైత్యాన్ని ప్రదర్శించారు.



### పోలీసుల వైఖరి దారుణం : టిజెఎఫ్

ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనలను కవరేజ్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును టిజెఎఫ్ తీవ్రంగా ఖండించింది. విధి నిర్వహణలో భాగంగా జర్నలిస్టులు వార్తలు కవర్ చేయడానికి వెళ్తే పోలీసులు అరెస్ట్ చేయటమేంటని ప్రశ్నించింది. కనీసం మీడియా ప్రతినిధులు అనే సోయి లేకుండా పోలీసులు వ్యవహరించిన తీరు చూస్తుంటే, మీడియా స్వేచ్ఛను కాలరాయడమే అవుతుందని విమర్శించింది. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు పల్లె రవికుమార్ గౌడ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం మహేంద్ర డిమాండ్ చేశారు.

### సచివాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన

జర్నలిస్టులపై పోలీసుల దాడులను మీడియా ప్రతినిధులు తీవ్రంగా ఖండించారు. పోలీసుల వైఖరికి నిరసనగా సచివాలయం మీడియా పాయింట్ వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మీడియా ప్రతినిధులపై దాడులు చేయ డం, వారిని అరెస్టు చేయడం మీడియా స్వేచ్ఛను హరించడమేనని మండిపడ్డారు. ఓయూలో కవరేజీకి వెళ్ళిన జీ న్యూస్ రిపోర్టర్, వీడియో జర్నలిస్టును అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మంగళవారం బల్కంపేట ఎల్లమ్మ ఆలయం వద్ద మహిళా జర్నలిస్టుతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని మండిపడ్డారు.

### పోలీసులపై చర్య తీసుకోవాలి

జర్నలిస్టులపై దాడికి పాల్పడి జి న్యూస్ ప్రతినిధిని,వీడియో జర్నలిస్టులని ఓయూ పిఎస్ కి తరలించిన పోలీసులపై డిజిపి చర్య తీసుకోవాలని డిజిటల్ మీడియా అసోసియేషన్ డిమాండ్ చేసింది. పోలీసుల చర్యను అసోసియేషన్ ఉపాధ్యక్షులు పురుషోత్తం తీవ్రంగా ఖండించారు.
ఉస్మానియా యూనివర్సిటీలో డిఎస్‌సి వాయిదా వెయ్యాలని నిరుద్యోగ యువకులు ఆందోళన చేస్తుంటే. దానిని కవర్ చెయ్యడానికి వెళ్లిన జీ న్యూస్ జర్నలిస్టు శ్రీచరణ్ ను పోలీసులు అరెస్టు చేయడం హేయనీయమని టియుడబ్లుజె ఖండించింది. విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులను తాము జర్నలిస్టులమని చెబుతున్నా పోలీసులు దురుసుగా వ్యవహరిస్తూ వారిని బలవంతంగా లాక్కొని పోలీస్ వాహనంలో ఎక్కించుకొని పోలీసు స్టేషన్‌లో నిర్బంధించడం మీడియా భావప్రకటన స్వేచ్ఛను హరించడమేనని విమర్శించింది.
తెలంగాణలో మరోసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో లాగా పోలీస్ రాజ్యం వచ్చిందా అనే విధంగా పోలీసుల వ్యవహార శైలి ఉందని టియుడబ్లుజె అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, టిఇఎంజెయు అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. రమణకుమార్ అన్నారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను వెంటనే విడిచిపెటాలని, పోలీసులపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కరెంట్ కోతలు విద్యుత్ నిర్వహణ లోపానికి నిదర్శనం: హరీశ్ రావు

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
రాజధాని నగరం హైదరాబాద్‌లో కరెంట్ కోతలు విద్యుత్ నిర్వహణ లోపానికి నిదర్శనమని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. హైదరాబాద్ సహా తెలంగాణలో కరెంట్ కోతలు ఉన్నాయన్నారు.
విద్యుత్ సౌధ పక్కనే ఉన్న ఆనంద్ నగర్, మాసాబ్ ట్యాంక్‌లో రాత్రి నుంచి ఉదయం వరకు కరెంట్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడితే పట్టించుకునే వారే కరవయ్యారని మండిపడ్డారు. ఇప్పటికైనా నిర్లక్ష్యం వీడి కరెంట్ కోతలను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గంటల కొద్దీ విద్యుత్ అంతరాయాలు అంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన



కథనాన్ని హరీశ్ రావు జత చేశారు.

### ఓయూలో పోలీసుల తీరును ఖండిస్తున్నాం

ఉస్మానియా యూనివర్సిటీ సాక్షిగా జర్నలిస్టుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని హరీశ్ రావు మరో ట్వీట్ చేశారు. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు తెలియజేస్తుంటే, విధి నిర్వహణలో భాగంగా ఆ వార్తలు కవర్ చేయడమే ఆ జర్నలిస్టులు చేసిన తప్పా? అని ప్రశ్నించారు. జర్నలిస్టులను అరెస్ట్ చేయడం, బలవంతంగా పోలీస్ స్టేషన్‌కు తరలించడం మీడియా హక్కును, స్వేచ్ఛను కాలరాయడమే అన్నారు. జర్నలిస్టుల పట్ల అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని మార్చుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. అదుపులోకి తీసుకున్న జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టులకు రక్షణ లేదా?

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:** ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు రక్షణ లేదా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తుంటే... విధి నిర్వహణలో భాగంగా కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టుల పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించారని బీఆర్ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ అంశంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.జర్నలిస్టుల పట్ల పోలీసుల వైఖరిని ఖండిస్తున్నట్లు చెప్పారు. నిన్న బల్కంపేటలో మహిళా జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఈరోజు ఓయూలో రిపోర్టర్ గల్లా పట్టి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. జర్నలిస్టులకు రక్షణ లేదా? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## రాజ్యసభ ఎంపీగా అవకాశమివ్వాలి: వీహెచ్

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:** పార్టీలో తనకు ఎనిమిదేళ్లుగా ఒక్క పదవీ లేదని, రాజ్యసభ ఎంపీగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ వి.హనుమంతరావు పార్టీ అధిష్ఠానాన్ని కోరారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత లోక్ సభ ఎన్నికల్లో తనకు సికింద్రాబాద్ టిక్కెట్ ఇస్తే గెలిచేవాడినన్నారు. టిక్కెట్ విషయంలో తనకు అన్యాయం జరిగిందని వాపోయారు. రైతు రుణమాఫీ చేస్తానని ప్రకటించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.టీ20 కప్ గెలిచిన టీమిండియాకు వీహెచ్ శుభాకాంక్షలు తెలిపారు. మహమ్మద్ సిరాజ్‌కు ఇంటి స్థలం, ఉద్యోగం ఇస్తామని ప్రకటించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. మన దేశంలో క్రికెట్‌కు మంచి క్రేజ్ ఉందన్నారు. తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్‌లో తప్ప ఎక్కడా క్రికెట్ స్టేడియం లేదన్నారు. కానీ ఏపీలో 12 ఉన్నాయని వెల్లడించారు.తెలంగాణలోని ప్రతి జిల్లాలో స్టేడియం నిర్మాణానికి పన్నెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు. గతంలో కేటీఆర్ క్రీడలను ప్రోత్సహించలేదని... కనీసం ఎకరం భూమిని కూడా కేటాయించలేదన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో క్రీడలకు ఎక్కువ బడ్జెట్‌ను కేటాయించాలని కోరారు.

## రైతు భరోసా అమలుపై దృఢ సంకల్పం




**ఖమ్మం జులై 10,ప్రజావినికిడి:**
రైతుల ఆలోచనతోనే రైతు భరోసా విధివిధానాలు రూపొందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన రైతు భరోసా పథకం ప్రజాభిప్రాయసేకరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.
ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందామని, అందులో భాగంగా పెట్టుబడి అందజేయడం కోసం రైతు భరోసా అమలు చేయడానికి తమ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందడుగు వేస్తోందని చెప్పారు. రైతుభరోసాపై విధివిధానాల ఖరారు కోసం రైతు సంఘాలు, ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. అన్నిజిల్లాలో అభిప్రాయాలు సేకరించి, త్వరలో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నామని తెలిపారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏ స్కీమ్ చేపట్టినా ప్రజల అభిప్రాయాలు తీసుకోలేదన్నారు. నాలుగు గోడల మధ్య నిర్ణయం తీసుకుని ప్రజలపై రుద్దారన్నారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతీపైసా ప్రజల నుంచి వచ్చిందేనని, రైతులు ఇచ్చే సూచనలపై అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.
ఖమ్మం జిల్లాకు చెందిన మరో మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ రైతుల ఆలోచన మేరకే ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. రైతుల అభిప్రాయం తీసుకున్నాకే రైతు భరోసాపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.రైతాంగాన్ని ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు.
రైతు భరోసా అమలుపై తెలంగాణ సర్కార్ కసరత్తు చేస్తోంది. జిల్లాల వారీగా అభిప్రాయాలను సేకరిస్తోంది. అందులో భాగంగా ఈ రోజు ఖమ్మం జిల్లాలో మంత్రుల బృందం పర్యటించి ప్రజల అభిప్రాయాన్నిసేకరించింది. జిల్లాల పర్యటన ముగిసిన తరువాత ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటోంది. 11న అదిలాబాద్, 12న మహబూబ్ నగర్, 15న వరంగల్, 16న సంగారెడ్డి(మెదక్), 18న నిజామాబాద్, 19న కరీంనగర్, 22న నల్గొండ, 23న రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయాల్లో రైతుల నుంచి ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు షెడ్యూల్?ను రూపొందించారు.

## ఆర్‌ఎంపీ,పీఎంపీ సేవలు భేష్.. కోదండరాం..



ప్రజావినికిడి, (ముషీరాబాద్): తెలంగాణ రాష్ట్రంలో ఆర్‌ఎంపీ,పీఎంపీ వైద్య సేవలు భేష్ అని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు.హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆర్.యం.పి,పి.యం.పి ఉమ్మడి సంఘాల వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండ రామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు ప్రాథమిక స్థాయిలో వైద్యం అందిస్తున్న గ్రామీణ వైద్యులైన ఆర్.యం.పి, పి.యం.పి లా సేవలను మెరుగుపరిచి గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలను అమలు చేసి వాళ్లకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు జారీ చేసి వాళ్ళ స్థాయిలో వైద్యం అందే విధంగా చెయ్యాల్సినటువంటి భాధ్యత ప్రభుత్వాల పైన ఉందన్నారు.పేద ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం చేస్తున్న వారిపైన కేసులు బనాయించి అరెస్టు చేయడం సరికాదన్నారు. వీరికి ఏదైతే ప్రభుత్వాలు ఇచ్చిన జీవోలు ఉన్నాయో వాటిని అమలు చేసి వాళ్ళ పరిధిలో వైద్యం చేసే విధంగా చేయడమే దానికి సరియైన పరిష్కార మార్గమన్నారు.వైద్య వృత్తులకు దూరంగా ఉండడం విలు లేదన్నారు. ప్రభుత్వంతో విన్నవించి సత్వరమే పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో అన్ని జిల్లాల ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులు పాల్గొన్నారు.

# జడ్పీ స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో ముగ్గురు విద్యార్థులకు 5000 నగదు బహుమతి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం పరిధిలో ఉన్నటువంటి జడ్పీ స్కూల్లో గత సంవత్సరము చదివినటువంటి పదవ తరగతి విద్యార్థులలో అత్యధిక మార్కులు సాధించినటువంటి ముగ్గురు విద్యార్థి విద్యార్థులకు బుధవారం స్కూల్ ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి మరియు బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఆధ్వర్యంలో గుంటుపల్లి శ్రీనివాసరావు, గుడివాడ సురేష్ కుమార్, సురేంద్ర ఒక్కొక్క విద్యార్థికి 5000 రూపాయలు నగదును బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారికి అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరంవారుమాట్లాడుతూ, విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచానికి తగ్గట్టుగా విద్యను అభ్యసించాలని అన్ని రంగాలలో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని కృషి పట్టుదల అనే సంకల్పంతో విద్యను అభ్యసించి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హర్ష,వంశీ,డివిజన్ అధ్యక్షులు సాయినేత, మురళీకృష్ణ,లక్ష్మణ్, వినయ్ కుమార్,శంకర్ ప్రతాపరెడ్డి,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేట్ లో కిషన్ రెడ్డి పర్యటన...



ప్రజావినికిడి,(అంబర్ పేట): జులై 10,అంబర్ పేట్ నియోజకవర్గం లోని అంబర్పేట్ డివిజన్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. వరుసగా రెండవసారి సికింద్రాబాద్ ఎంపీగా గెలిచి రెండోసారి కేంద్ర మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించి అనంతరం కిషన్ రెడ్డి అంబర్పేట్ డివిజన్ లో బుధవారం పర్యటించారు.పటేల్ నగర్,ఓల్డ్ ప్రేమ్ నగర్ తదితర ప్రాంతాలలో కిషన్ రెడ్డి పర్యటించి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సమస్యలపై డివిజన్ ప్రజలు కిషన్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు కార్యక్రమంలో వివిధ విభాగాల పాల్గొన్న అధికారులకు తక్షణమే సమస్యలను పరిష్కరించవలసిందిగా కిషన్ రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ అండ్ గౌతమ్ రావు,ఓబిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్,అంబర్పేట్ డివిజన్ అధ్యక్షులు నాగభూషణం చారి, యశ్వంత్,కృష్ణ గౌడ్, బిక్షపతి,శౌర్యం రాజ్, నవీన్ రెడ్డి,మైలారం రాజు,దయాకర్ యాదవ్,కృష్ణ ముదిరాజ్,తిరుపతి గుప్తా,దేవయ్య,రాజు నేత,మనోజ్ యాదవ్, సరోజమ్మ,జ్యోతి, సనిత,లాస్య,మోదిమా మెడల, నరేష్,జగన్ యాదవ్, అజ్జు,అయోధ్య రాములు,చంద్రమౌళి, మల్లారెడ్డి,అనంత రాములు, భాస్కరరావు, పురుషోత్తం,నరసింహా గౌడ్,మహేష్,గణేష్, కూన శ్రీనివాస్,శ్రవణ్ కుమార్,ఐలి శ్రీనివాస్, ఆంజనేయులు,హరీష్, చంద్రశేఖర్,వినోద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దండే రాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు..

## కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి..




**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 125 డివిజన్ గాజులరామారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎస్.పి. ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మెంబర్ దండే రాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.పుట్టినరోజు వేడుకల్లో భాగంగా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి పాల్గొని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తను ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్, రాజ్ కుమార్, అన్వర్,సంజయ్ కుమార్,జలీల్,పవన్, మరలింగ,లాల్ బాబు, మరియు చిత్తరమ్మ దేవి నగర్ కమిటీ సభ్యులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# మైసమ్మగూడ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీలో విద్యార్థి ఆత్మహత్యాయత్నం..

**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి మైసమ్మ గూడ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ లో 3వ సంవత్సరం చదివే హరినాథ్ అనే విద్యార్థి పురుగుల మందు తాగి,ఆ పై వసతి గృహం 3వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య యత్నం కి పాల్పడ్డాడు.హాస్టల్ బిల్డింగ్ మీదినుండి దూకాతుండగా విద్యుత్ వైర్లు తగిలి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు.ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# బిఆర్ఎస్ నాయకులు కుంట్ల నందుకు జన్మదిన శుభాకాంక్షలు.. ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ బీఆర్ఎస్ నాయకులు కుంట్ల నందు పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ అనంత స్వామి,నాయకులు అమర్నాథ్, రమేష్,లక్ష్మణ్,శ్రీనివాస్, అశోక్,కృష్ణా, కోటేష్,ప్రసాద్ తదితరులు పాల్గొనారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్.. కొలుకుల జగన్..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని కూనమాలక్ష్మీనగర్ లో దాదాపు 9 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు బుధవారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ శంకుస్థాపన చేశారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా యుజిడి,సిసి రోడ్లు తదితర మౌలిక వసతుల కల్పన కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలోవెంకటేష్ గిరిబాబు,ఎర్ర లక్ష్మయ్య, మహంకాళి,దాసు,విట్టల్ ముదిరాజ్, గంగా సంతోష్, ప్రభాకర్,అంజయ్య, అధికారులు గజేంద్ర బాబు,రవికుమార్,రిజ్వాన్,తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత : శంభీపూర్ క్రిష్ణ...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు బుధవారంకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సుభాష్ నగర్ డివిజన్లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాదయాత్ర...

ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 130- సుభాష్ నగర్ డివిజన్ పాండు బస్తిలో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీలలో నెలకొని ఉన్న నూతన సిసి రోడ్డు పనుల గురించి, వర్షాకాలంలో నెలకొని ఉంటున్న నీటి ముంపు సమస్యను పరిష్కరించాలని పలువురు బస్తీ వాసులు ఎమ్మెల్యేను కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ,గత పదేళ్ల కాలంలో సుభాష్ నగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో దాదాపు 90 శాతం పనులు పూర్తి చేసామని ఇంకా ఏమైనా పనులు మిగిలిపోతే అతి త్వరలో చేపట్టి పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్,రుద్ర అశోక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, యూసుఫ్,గుబ్బల లక్ష్మీనారాయణ, జనుముల ప్రభాకర్, కావలి రవి,శివ, నవనాథ్ యాదవ్, బస్తివాసులు బాబు, షాకీర్,పరశురాం, వినోద,రమ్య, శ్యామల,డీఈఈ పాపమ్మ, ఏఈ సురేందర్ నాయక్, వాటర్ వర్క్స్ డీజీఎం రాజేష్,మేనేజర్ అనూష తదితరులు పాల్గొన్నారు.


# మానవ మనుగడకు చెట్లు ఎంతో అవసరం : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): 75వ వనమహోత్సవ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా కూకట్ పల్లి జోన్ పరిధి జిహెచ్ఎంసి జంట సర్కిళ్లయిన కుత్బుల్లాపూర్,గాజుల రామారం మున్సిపల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మొక్కలను నాటి వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ, భూమిపై చెట్లు విస్తృత స్థాయిలో పెంచినప్పుడే సకాలంలో వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు, ప్రజలంతా ఆరోగ్యంగా ఉండటంతో పాటు వాతావరణంలోని కాలుష్యాన్ని తగ్గించవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్,ఉప కమిషనర్లు మల్లారెడ్డి,నర్సింహా వివిధ విభాగాల అధికారులు,అర్బన్ బయోడైవర్సిటీ మేనేజర్ రఘువీర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, స్థానిక సంక్షేమ సంఘాల నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్,పుప్పాల భాస్కర్,రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ లోని విద్యుత్ సమస్యలపై టీజీఎస్ పీ డీసీఎల్ చైర్మన్ ను కలిసిన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్..

## బాచుపల్లి పరిసర ప్రాంతాల్లో ఆటంకం లేని 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరాను అందించాలి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): టీజీఎస్ పీ డీసీఎల్ ప్రధాన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ మ్మెల్యే కె.పి.వివేకానంద్ టీజీఎస్ పీడీసీ ఎల్ సీఎండి ముషారఫ్ అలీ ఫారుఖీ అలీ ని కలిసి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధి పనుల్లో ఆటంకం కలిగిస్తున్న విద్యుత్ మరమ్మత్తు (ఎల్.సి) పనులను త్వరితగతిన పూర్తిచేసి అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణ పనుల్లో అడ్డుగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్ఫర్లు, పోల్స్ సిఫ్టింగ్ తరలింపు కోసం ఎల్ సి అనుమాతులు ఇవ్వాలి. బాచుపల్లి - మల్లం పేట్ - బౌరంపేట్ మార్గంలో చేపడుతున్న హెచ్ఎండిఏ రోడ్డు విస్తరణ పనుల్లో ఆటంకంగా ఉన్న విద్యుత్ పోల్స్, విద్యుత్ వైర్ల తరలింపు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి. గత ప్రభుత్వ హయాంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బౌరంపేట్,బాచుపల్లి (తెలుగు యూనివర్సిటీ), మల్లంపేట్ (శంభీ పూర్) ప్రాంతాలలో విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం కేటాయించిన భూముల్లో సబ్ స్టేషన్, ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.బాచుపల్లి పరిసరాలతో పాటు షంభీపూర్, భౌరంపేట్, ఆటంకం లేని 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు 33 కెవి లైన్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి. మల్లంపేట్ (శంబిపూర్) ప్రాంతంలో విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు 33 కెవి లైన్ ఏర్పాటు చేయాలి.దుండిగల్ అలాగే ఇతర ప్రాంతాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులకు నూతన విద్యుత్ కనెక్షన్, నిరంతర విద్యుత్ సరఫరాను అందించేందుకు చర్యలు చేపట్టాలి.బహదూర్ పల్లి - కొంపల్లి రోడ్డు విస్తరణ పనుల్లో విద్యుత్ లైన్ల షిఫ్టింగ్ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి.



# ఘనంగా ఎస్ఎం హుసేని జన్మదిన వేడుకలు..

ప్రజావినికిడి, (నాంపల్లి): టిఎన్జిఓ యూనియన్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుసేని ముజీబ్ 52వ జన్మదిన వేడుకలు కేంద్ర సంఘ కార్యాలయంలో కేంద్ర సంఘ అధ్యక్షులు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీఓస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో యం.ఎన్.జ్.క్యాన్సర్ ఆసుపత్రిలో అమ్మవారి ఆలయంలో పూజ, హజరత్ యూసుఫ్ బాబా దర్గాలో చాదర్,డాన్ బాస్కో అనాధ శరణాలయంలో దైవ ప్రార్ధన తర్వాత భోజనం ఏర్పాటుతో పాటు ఒక నెలసరి సరుకులు అందజేశారు.కార్యదర్శి కే.విక్రమ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు, వివిధ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు, ప్రాథమిక సభ్యుల సమక్షంలో కేక్ కట్టింగ్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సభ్యులు కేఆర్ రాజ్ కుమార్, బాల్ రాజ్,ఉమర్ ఖాన్,కుర్రాడి శ్రీనివాస్, నరేష్ కుమార్,ఖలీద్ అహ్మద్,వైదీక్ శాస్త్ర, శ్రీధర్,సుజాత,గీత, మాజీ కార్యదర్శి జి.ప్రభాకర్, మాజీ సభ్యులు జానకి,కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు,కొండల్ రెడ్డి, జిల్లా పిఆర్ఓ సయ్యద్ జాంగిర్, మొహమ్మద్ వహీద్, మహమ్మద్ ముస్తఫా, షరీఫ్,మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి, రోహిత్,రాజేంద్రనగర్ జాయింట్ ఆక్షన్ కమిటీ సభ్యులతో సుమారు 58 యూనిట్స్ అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## బల్కంపేట ఎల్లమ్మ తల్లి కళ్యాణం లో విద్యార్థి సంఘం నాయకులు..

ప్రజావినికిడి,(హైదరాబాద్): బల్కంపేట్ ఎల్లమ్మ తల్లి కల్యాణం పాల్గొన్న పొగాకు మల్లికార్జున్ యాదవ్,బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి,నవీన్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిసి విద్యార్థి సంఘం, బబ్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మామిడిపల్లి సర్పంచ్ హనుమత్ రెడ్డి జన్మదిన వేడుకలు..

### ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి..






ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలం మామిడిపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హనుమత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ జన్మదిన వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హనుమంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆయన మాట్లాడుతూ,మీరు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ జన్మదిన కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ హనుమంత్ రెడ్డి కి పార్టీ కార్యకర్తలు ఆయన అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్ల డిమాండ్లను పరిష్కరించాలి..

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా అధ్యక్షుడు జీ కురుమయ్య జిల్లా కార్యదర్శి ఎస్ రామ్మోహన్

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్





ప్రజావినికిడి,(శంషాబాద్):జులై 10, దేశవ్యాప్తంగా జరిగే కార్మికుల డిమాండ్స్ డే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఏ ఎల్ ఓ ఆఫీస్ ముందు తమ డిమాండ్లను తెలియజేస్తూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అలాగే ఆశ వర్కర్లు శంషాబాద్ మండల కేంద్రంలో తమ డిమాండ్లను నినాదాలతో ప్లే కార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమయ్య జిల్లా కార్యదర్శి ఎస్ రామ్మోహన్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు నిత్యం చాలా సమస్యలను ఎదుర్కొంటున్నారు. అడ్డాలపై ఉన్నటువంటి కార్మికులు. మరుగుదొడ్ల సౌకర్యం లేక ప్రత్యేకమైన అడ్డాను కేటాయించకుండా అడ్డాలపై వసతులు కల్పించాలని అన్నారు సంక్షేమ బోర్డులో కొన్ని కోట్ల డబ్బులు ఉండగానే కార్మికులను మాత్రం పట్టించుకోవడంలేదని అన్నారు. అంతేకాకుండా 1979 అంతర్ రాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టాలను రక్షించాలి పకడ్బందీగా అమలు చేయాలి అని అన్నారు. కనీస పెన్షన్ 10 వేల రూపాయలు ఇవ్వాలి భవన నిర్మాణంలో వాడే ఇసుక స్టీల్ పెయింట్స్ ముడి సరుకుల ధరలను నియంత్రించాలని అన్నారు సెస్సు నిధులను సమర్ధవంతంగా వసూలు చేయాలి కొత్త సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాలని పెండింగ్ లో ఉన్న క్లైమ్స్ అన్ని పరిష్కారం కావాలి ప్రమాద మరణానికి ప్రస్తుతం ఇస్తున్న ఆరు లక్షల ను పది లక్షలకు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయలను ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు.దహన సంస్కారణల ఖర్చులు ప్రస్తుతి,వివాహ కానుకలకు ఇస్తున్న రూపాయలను ఒక లక్ష రూపాయలకు పెంచాలని

రేషన్ కార్డు తప్పకుండా ఉండాలని నిబంధనలను తొలగించాలని అన్నారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి సునీత పాల్గొని మాట్లాడుతూ ఆశాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పారిపోషకాల పద్ధతిని రద్దు చేయాలని ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని ప్రస్తుతం ఉన్నటువంటి పనికి జాబ్ షార్ట్ ప్రకారమే చేయించాలి ఏఎన్ఎం చేసే పనిని కూడా అదనంగా ఆశ వర్కర్లతో చేయిస్తున్నారని అన్నారు.ఒక టైం టేబుల్ లేకుండా ఒక రకమైనటువంటి ఆశ వర్కర్లను వెట్టిచాకిరికి గురి చేస్తున్నారు. ఆశా వర్కర్లకు ఎటువంటి రక్షణ గాని లేకుండా పోయిందని ఆమె అన్నారు. ఇలాగైతే పని ఒత్తిడి వల్ల ఆశ వర్కర్లు కొంతమంది మానసిక లోనికి గురై అనారోగ్యంతో బాధపడుతుంటారు అని హెచ్చరించారు.అందుకని పై చెప్పిన డిమాండ్లను పరిష్కరించకుంటే వ్యాప్తంగా పెద్ద ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొత్తపల్లి మల్లేష్, మొగులయ్య, వెంకటయ్య, ఆశాలు మండల కమిటీ సభ్యులు నవనీత శారదా, సునంద,మంజుల సులోచన సమంత తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

## బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పలు కాలనీల లో

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన..





ప్రజావినికిడి,(ఎల్బీనగర్): బి.ఏన్.రెడ్డి.నగర్ డివిజన్ పలు కాలనీల యందు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన అలాగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసారు.దానిలో బాగంగా టీచర్స్ కాలనీ ఫేస్.1నార్త్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనము మొదటి అంతస్తు ప్రారంభోత్సవం,టీచర్స్ కాలనీ ఫేస్.2 లో వాకింగ్ ట్రాక్ అలాగే పార్క్ సుందరీకరణకు శంకుస్థాపన,బి.ఏన్.రెడ్డి.నగర్ కాలనీలో పార్క్ సుందరీకరణ మరియు వాకింగ్ ట్రాక్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలోని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలో ఉన్న పార్కులు,స్విమ్మింగ్ పూల్స్,ప్లే గ్రౌండ్స్ మరెక్కడా లేవని అన్నారు.రాబోయే రోజుల్లో మరిన్ని ప్లే గ్రౌండ్స్ నిర్మాణం చేపట్టడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి,బి.ఏన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,అనిల్ చౌదరి,మాధవరం నర్సింగ్ రావు,సామబుచ్చిరెడ్డి,నక్క వెంకట్ స్వామియాదవ్,ప్రభాకర్ రెడ్డి,గడ్డం మల్లేష్ గౌడ్,రాఘవేంద్రరావు,మనోజ్,రాంబాబు,శివముదిరాజ్,భూపాల్ రెడ్డి,పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..

## భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు..



ప్రజావినికిడి,(షాద్ నగర్): రాష్ట్రంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం లేబర్ అడ్డ దగ్గర నిర్వహించిన కార్మికుల కోర్కెల దినాన్ని కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మైలారం జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు గత పది ఏళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజ సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమరసిల పోరాటాలు నిర్వహించామని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతరాష్ట్ర వలస కార్మికుల చట్టం 1996 భవన నిర్మాణ కార్మికుల సమగ్ర కేంద్ర చట్టాలను రక్షించాలని వాటిని పకడ్బందీగా అమలు చేయాలని నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ప్రభుత్వా సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలన్నారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిర్మాణం లో వాడే ఇసుక ఇటుక సిమెంట్ స్టీలు పెయింట్ వంటి ముడి సరుకులు ధరలు నియంత్రించాలని అదేవిధంగా గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన మోటార్ సైకిల్ నిర్మాణ కార్మికులను వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న వేలాది కార్మికులకు నష్ట పరిహారాన్ని తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రమాద మరణానికి ఇస్తున్న 6 లక్షల నుంచి పది లక్షలు పెంచాలని సహజ మరణానికి ఇస్తున్న లక్ష రూపాయల నుంచి 5 లక్షల పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాబోయే కాలంలో కార్మికులు అందరూ ఏకతాటిపై వచ్చి ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డులో అడ్వైజర్ కమిటీ లో కార్మిక సంఘాల ప్రతినిధులతో నిర్మించాలని బోర్డు నిధులను అవినీతిని అరికట్టి ఆ నిధులను కార్మికులకు ఖర్చు పెట్టాలన్నారు ఖాళీగా ఉన్న ఏ ఎల్ ఓ జూనియర్ సీనియర్ పోస్టులను భర్తీ చేయాలని కేంద్ర చట్టంలో ఉన్న పెన్షన్స్ స్కాలర్షిప్ కల్పించాలని వలస కార్మికుల నమోదుకు గుర్తింపు కార్డులు రేషన్ కార్డు ఇవ్వాలని స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు కావలి రవికుమార్ రాజు నాయక్ వందనం శ్యామ్ మల్లేష్ శ్రీరాములు రమేష్ గోపాల్ యాదయ్య చెన్నయ్య శ్రీశైలం విజయ్ కుమార్ వెంకటేష్ రాములు పాండు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# తెలంగాణలో దోచుకున్నది చాలదన్నట్లుగా
# సిగ్గులేకుండా ఢిల్లీ లిక్కర్ స్కాం చేశారు

## : మధుయాష్కీ

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కుటుంబం తెలంగాణలో దోచుకున్నది చాలదన్నట్లుగా... సిగ్గులేకుండా ఢిల్లీకి వెళ్లి లిక్కర్ స్కాంలో ఇరుక్కున్నదని మాజీ ఎంపీ, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ అన్నారు. బుధవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... తమ్ముడూ... అమెరికా వెళ్లేందుకు ఫ్లైట్ టిక్కెట్ కొనేందుకు కూడా డబ్బులు లేని రోజులను మరిచిపోయావా? అని కేటీఆర్‌ను ఉద్దేశించి ప్రశ్నించారు. తెలంగాణ రాకముందు మీ అయ్యా కొడుకులు, రబ్బర్ చెప్పుల మీ బావ ఆస్తులు ఎంత? అని ప్రశ్నించారు. అలాగే ఇప్పుడు ఆస్తులు ఎన్నో చెప్పాలన్నారు. మీరు దుబాయ్‌లో ఆస్తులు ఎలా కూడబెట్టారో తెలియదనుకున్నావా? అని నిలదీశారు.



నిరుద్యోగులు ఎన్నో ఇబ్బందులుపడి ఏళ్ల తరబడి పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారన్నారు. అలాంటప్పుడు నోటిఫికేషన్లు వాయిదా వేయాలని చెప్పడం ఎంత వరకు సమంజసం? అన్నారు. పరీక్షలు వాయిదా వేయాలనేది దుర్మార్గమైన డిమాండ్ అన్నారు.
కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగ కల్పన కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి షెడ్యూల్ కూడా విడుదల చేసినట్లు చెప్పారు. పరీక్షల వాయిదా డిమాండ్ వెనుక కోచింగ్ సెంటర్ల కుట్ర కనిపిస్తోందన్నారు. విచారణ జరిపి ఈ కుట్ర వెనుక అసలు కోణాన్ని వెలికి తీయాలన్నారు.
బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరికతో కాంగ్రెస్ నేతల్లో కొంత ఆందోళన ఉన్న మాట వాస్తవమేనని మధుయాష్కీ వెల్లడించారు. కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు చెమటోడ్చి... రక్తాన్ని ధారపోశారన్నారు. కేసులు కూడా ఎదుర్కొన్నట్లు చెప్పారు. అలాంటి వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త వారి చేరికతో మొదటి నుంచి ఉన్న కార్యకర్తల్లో ఆందోళన ఉన్నప్పటికీ.. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో తప్పడం లేదన్నారు.
రేవంత్ రెడ్డి విజయవంతంగా మూడేళ్ల పీసీసీ అధ్యక్ష పదవిని పూర్తి చేసుకున్నారని కితాబునిచ్చారు. సీఎంగా బాధ్యతలు ఉండటంతో పీసీసీ అధ్యక్ష బాధ్యతలను ఇతరులకు ఇవ్వాలన్నారు. కార్యకర్తలను కాపాడుకుంటూ... ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళే వారికి పీసీసీ పదవి వస్తుందన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది రాష్ట్రంలో హత్యలు మొదలయ్యాయి

## - మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




రాయపర్తి, **జులై 10,ప్రజావినికిడి:**రాయపర్తి మండలం బురాన్ పల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ హత్యకు గురయ్యారు. బుధవారం సమాచారం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మృతుని వారి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హత్యలు మొదలయ్యాయని విమర్శించారు. హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించి, వారి కుటుంబ సభ్యులకు తగిన న్యాయం చేయాలి పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోతే పాలకుర్తి నియోజకవర్గం ప్రజల తరఫున తాము పోరాటానికి సిద్ధంగా ఉన్నామని మాజీమంత్రి చెప్పుకొచ్చారు. వారి వెంట మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విడాకుల తర్వాత ముస్లిం మహిళలు భర్త నుంచి భరణం కోరవచ్చు: సుప్రీంకోర్టు

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఓ కేసులో కీలకమైన తీర్పు వెలువరించింది. సీఆర్పీసీ సెక్షన్ 125 ప్రకారం... మతంతో సంబంధం లేకుండా ఏ వివాహిత అయినా విడాకులు తీసుకున్నప్పుడు భర్త నుంచి భరణం కోరే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. ముస్లిం మతానికి చెందిన మహిళ అయినా, భర్త నుంచి విడాకుల తర్వాత భరణం కోరవచ్చని వివరించింది. జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మాసీలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది.
తన మాజీ భార్యకు రూ.10 వేల మధ్యంతర భరణం చెల్లించాలన్న తెలంగాణ హైకోర్టు ఆదేశాలను ఓ ముస్లిం వ్యక్తి సుప్రీంకోర్టులో సవాల్ చేశాడు. ఈ పిటిషన్ పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది.
విడాకులు తీసుకున్న ముస్లిం మహిళకు సీఆర్పీసీ సెక్షన్ 125 కింద దక్కే ప్రయోజనాలు ముస్లిం మహిళల చట్టం 1986 ప్రకారం చెల్లుబాటు కావని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. అయితే ఈ వాదనలను ద్విసభ్య ధర్మాసనం తోసిపుచ్చింది. ఓ మహిళకు భరణం ఇవ్వడం అనేది



దానధర్మం వంటిది కాదని, భరణం అనేది వివాహిత మహిళ ప్రాథమిక హక్కు అని స్పష్టం చేసింది. ఇది మతపరమైన హద్దులకు అతీతమైనదని, ప్రతి వివాహిత మహిళకు ఆర్థిక భద్రత కలిగించాలన్న సూత్రం ఇందులో ఇమిడి ఉందని తెలిపింది. అంతేకాదు, సీఆర్పీసీ సెక్షన్ 125 కేవలం వివాహిత మహిళలకే కాకుండా అందరు మహిళలకు వర్తిస్తుందని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు.గృహిణులు వారి కుటుంబాల కోసం చేసే త్యాగాలను పురుషులు ఇప్పటికైనా గుర్తించాల్సిన సమయం వచ్చిందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. భార్యతో కలిసి జాయింట్ బ్యాంక్ అకౌంట్ ఏర్పాటు చేసుకోవడం, భార్యతో ఏటీఎం కార్డు వివరాలు పంచుకోవడం ద్వారా తన కుటుంబంలో ఆర్థిక స్థిరత్వం కోసం పురుషుడు ముందుకు రావాలని అత్యున్నత న్యాయస్థానం పిలుపునిచ్చింది.

# అంగన్వాడి చిన్నారులకు త్వరలో యూనిఫాంలు : మంత్రి సీతక్క


**హైదరాబాద్ జులై 10, ప్రజావినికిడి:** సచివాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖపై మంత్రి దానసరి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, అందిస్తున్న సేవలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ‘అమ్మ మాట- అంగన్ వాడీ బాట’ పేరుతో వారం రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని ఆమె సూచించారు.



తొలి ఒడి అమ్మ అయితే.. మలి ఒడి అంగన్‌వాడీ కేంద్రాలే అని మంత్రి అన్నారు. చిన్నారులకు ఆరోగ్యం, పోషకాహారం, భద్రత కల్పించడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేయాలి అని అన్నారు. పిల్లల భద్రత మన బాధ్యత అనే నమ్మకాన్ని తల్లిదండ్రుల్లో కలిగించేలా అంగన్‌వాడీ కేంద్రాలు కృషి చేయాలని తెలిపారు. ఇక అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు త్వరలో యూనిఫాంలు అందజేయబోతున్నామని తెలిపారుఅంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సరుకులు అందేలా జిల్లా సంక్షేమాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాసిరకం సరుకులు అందితే అంగన్‌వాడీ టీచర్లు తిరస్కరించాలన్నారు. నాసిరకం సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దత్తత ప్రక్రియను కూడా సులభతరం చేసినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.ఈ సమీక్షలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాకాటి కరుణ, కమిషనర్ కాంతి వెస్లీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యోగా గురువు బాబా రాందేవ్‌కు రూ.50లక్షల జరిమానా..!


**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌కు బాంబే హైకోర్టు బుధవారం రూ.50లక్షల జరిమానా విధించింది. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన నేపథ్యంలో జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నది. పతంజలి ఆయుర్వేదానికి వ్యతిరేకంగా కర్పూరం ఉత్పత్తులకు సంబంధించి.. హైకోర్టులో ట్రేడ్‌మార్క్ ఉల్లంఘనకు సంబంధించిన పిటిషన్ దాఖలైంది. గతేడాది ఆగస్టు 30న కర్పూరం ఉత్పత్తులు విక్రయించకుండా పతంజలిపై కోర్టు బ్యాన్ విధించింది. అయితే, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించినట్లుగా కోర్టు దృష్టికి వచ్చింది.దీంతో జస్టిస్ ఆర్ఐ ఐ చాగ్లా మరోసారి కేసును విచారించారు. ఆగస్టులో జారీ చేసిన ఆదేశాలను ఉల్లంఘించి.. పతంజలి ఉత్పత్తులను సరఫరా చేసినట్లు కోర్టు గుర్తించింది. ఈ మేరకు కోర్టు జరిమానా విధించింది. ఉత్తర్వులు జారీ చేసిన వారం రోజుల్లోగా రూ.50లక్షలు డిపాజిట్ చేయాలని పతంజలిని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల



తర్వాత పతంజలి అఫిడవిట్ ఇచ్చిందని, అందులో బేషరతుగా క్షమాపణలు చెప్పాలని కోరగా.. కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటామని చెప్పినట్లు తెలుస్తున్నది. ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత జూన్ 2024 వరకు డిస్ట్రిబ్యూటర్లకు రూ.49,57,861 విలువైన కర్పూరం ఉత్పత్తిని సరఫరా చేసినట్లు అఫిడవిట్‌లో పతంజలి అంగీకరించింది. ఇంకా రూ.25,94,505 విలువైన ఉత్పత్తులు డిస్ట్రిబ్యూటర్ల వద్ద ఉన్నాయని, విక్రయాలను నిలిపివేసినట్లు పేర్కొంది. ఈ ఏడాది జూన్ తర్వాత సైతం పతంజలి ఉత్పత్తులను విక్రయించినట్లు మంగళం ఆర్గానిక్స్ పేర్కొంది.జూలై 8 వరకు వెబ్‌సైట్‌లో కర్పూరం ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని కోర్టుకు చెప్పింది. మంగళం ఆర్గానిక్స్ ఇచ్చిన ఈ సమాచారం పతంజలి అఫిడవిట్‌లో లేకపోవడంతో.. 50 లక్షలు డిపాజిట్ చేయాలని పతంజలిని ఆదేశించడంతో పాటు అఫిడవిట్ దాఖలు చేయాలని మంగళవం ఆర్గానిక్స్‌కు సూచించింది. ఈ కేసు విచారణ మళ్లీ ఈ నెల 19న జరుగనున్నది. ఇదిలా ఉండగా.. మరో వైపు పతంజలి గ్రూప్ 14 రకాల ఉత్పత్తుల అమ్మకాలను నిలిపివేసినట్లు పేర్కొంది. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉన్న కంపెనీ ఉత్పత్తుల ప్రకటనలపై కేసు సుప్రీంకోర్టులో విచారణలో ఉన్నది.

# హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో ఘోర అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
నగరంలోని ఆర్టీసీ క్రాస్‌రోడ్డులో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. మెట్రో స్టేషన్ కింద ఉన్న శ్రీదత్త సాయి కమర్షియల్ కాంప్లెక్స్‌లో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆ ే ం ప ం ద ే ం క ే ం



ప్రయత్నిస్తున్నారు.అయితే, కాంప్లెక్స్‌ను ఆనుకొని దుకాణాలు ఉన్నాయి. చుట్టుపక్కలకు మంటలు అంటుకొనే ప్రమాదం ఉండడంతో ముందు జాగ్రత్తగా వారందరినీ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఖాళీ చేయిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రస్తుతం ఘటనా స్థలంలో భారీగా పొగ కమ్మేసింది.ఒక్కసారిగా జరిగిన అగ్ని ప్రమాదం స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉన్నది. మరోవైపు.. ఆర్టీసీ క్రాస్ రోడ్‌వైపు వస్తున్న వాహనాలను ముషీరాబాద్‌లోనే నిలిపిస్తున్నారు. దీంతో, ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

# వీధికుక్కల నియంత్రణపై ప్రభుత్వానికి హైకోర్టు కీలక ఆదేశం..!

**హైదరాబాద్ జులై 10,ప్రజావినికిడి:**
వీధికుక్కల నియంత్రణపై హైకోర్టు కీలక నిర్ణయం తీసుకున్నది. కుక్కల నియంత్రణకు వారంలోగా నిపుణుల కమిటీ వేయాలని హైకోర్టు ఆదేశించింది. అయితే, ఉదాశీనంగా వ్యవహరించే వారిని వదిలిపెట్టబోమని హెచ్చరించింది. పిల్లలతో పాటు జనాలపై కుక్కల దాడుల నేపథ్యంలో ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ విషయంలో గతంలోనూ హైకోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా మరణాలకు కారణమవుతున్న వీధికుక్కల నియంత్రణకు ఏం చర్యలు తీసుకున్నారంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. తీసుకున్న చర్యలకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. వీధికుక్కల నియంత్రణకు సరైన చర్యలు తీసుకోవడం లేదని.. వ్యాక్సినేషన్ చేయడం లేదని.. సరైన ఆహారం లేకపోవడంతో జనాలపై దాడులు చేస్తున్నాయని ఓ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు.గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ బాగ్



అంబర్‌పేటలో పాఠశాల విద్యార్థిపై దాడి చేయగా.. మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యార్థి మృతి సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాన్ని హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణలోకి తీసుకుంది. గత నెలలోనూ సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో బిహార్ వలస దంపతుల ఆరేళ్ల కొడుకుపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఆసుపత్రిలో కన్నుమూశాడు. ఆయా ఘటనలపై బెంచ్ ఆందోళన వ్యక్తం చేసింది. మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించి బాధ్యత తీరిందని భావించొద్దని.. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విధానాలను రూపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అనుపమ్ త్రిపాఠి వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలుకు ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే.




# ప్రపంచంలోనే తొలి మిస్ ఏఐగా మొరాకో 'భామ' కెన్జా

ప్రపంచంలోనే తొలిసారి నిర్వహించిన ఏఐ అందాల పోటీల్లో మొరాకో ఇన్‌ఫ్లుయెన్సర్ కెన్జాలే విజేతగా నిలిచి కిరీటం దక్కించుకుంది. కృత్రిమ మేథస్సు చార్ట్స్‌లో టాప్‌లో నిలిచిన కెన్జా 1500 మంది మోడళ్లను (కంప్యూటర్ ద్వారా రూపొందించిన మోడళ్లు)ను వెనక్కి నెట్టి విజేతగా అవతరించింది. వరల్డ్ మిస్ ఏఐగా నిలిచిన కెన్జాకు 20 వేల డాలర్ల ప్రైజ్ మనీ లభించింది. విజేతగా నిలిచిన కెన్జా అనంతరం మాట్లాడుతూ మనుషుల్లా తనకు భావోద్వేగాలు లేనప్పటికీ విజయం సాధించినందుకు ఆనందంగా ఉందని పేర్కొంది. మిస్ ఏఐ కెన్జాకు ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపు రెండు లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఫుడ్, కల్చర్, ఫ్యాషన్, బ్యూటీ, ట్రావెల్ వంటివాటిపై వీడియోలు చేస్తుంది. మొరాకో వారసత్వం, సంస్కృతి, సాంకేతికతకు ప్రతిబింబంగా నిలిచే ఈ వర్చువల్ కేరెక్టర్ తన ఫాలోవర్లకు 24 గంటలూ అందుబాటులో ఉంటుంది. అలాగే ఏడు వేర్వేరు భాషల్లో మాట్లాడగలదు. ఏఐ అనేది మానవ సామర్థ్యాలను నిరూపించేందుకు రూపొందించిన టూల్ మాత్రమేనని, అంతేతప్ప మానవులను అది భర్తీ చేయలేదని కెన్జా స్పష్టం చేసింది. మొరాకో తరపున ఈ అవార్డు అందుకున్నందుకు గర్వంగా ఉందని తెలిపింది. ఫినిక్స్ ఏఐ సీఈవో మెరియం బెసా ఈ ఏఐ సుందరిని సృష్టించారు. కాగా, భారత్‌కు చెందిన ఏఐ సుందరాంగి జారా శతావరి ఈ పోటీల్లో టాప్-10కి వచ్చి ఆశలు రేపినా  ఆ తర్వాత ముందడుగు వేయలేకపోయింది




### థ్రిల్లింగ్, అడ్వెంచరస్ ఎలిమెంట్స్‌తో

# విక్రమ్ తంగలాన్ ట్రైలర్

విక్రమ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ రానే వచ్చింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగే ఘటనల నేపథ్యంలో కట్ చేసిన ట్రైలర్ విక్రమ్ థ్రిల్లింగ్, అడ్వెంచరస్ రైడ్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది.తంగలాన్ కోసం విక్రమ్ మరోసారి ప్రాణం పెట్టేశాడని ట్రైలర్‌తో అర్థమవుతోంది. ఈ మూవీని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేళ్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి రిలీజ్ చేసిన విక్రమ్, మాళవికా మోహనన్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెంచేస్తున్నాయి.ఈ సినిమా బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా అడ్వెంచరస్ స్టోరీ నేపథ్యంలో ఉండనుందని ఇప్పటికే లాంఛ్ చేసిన తంగలాన్ గ్లింప్స్ చెబుతోంది. ఈ చిత్రంలో పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# శభాష్ నభా నటేష్.!

అనుకున్నది సాధించాలనే సంకల్పం వుంటే.. ఎంతటి కష్టాలు ఎదురైనా తమ లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని నిరూపించారు తెలుగు కథానాయిక నభా నటేష్. టాలీవుడ్ యంగ్ హీరోయిన్ నభా నటేష్ దర్శకుడు పూరీ జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయింది. ఈ సినిమా ఘన విజయంతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. దీంతో ఈ భామకు చాలా ఆఫర్లు వెల్లువెత్తాయి.అయితే ఉన్నట్లుండి ఈ ముద్దుగుమ్మ గత ఏడాది నుండి కనపడకుండాపోయింది. ఏ సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా లేదు. దీంతో నభాకు ఏమైందని నెట్టింట చర్చలు జరిగాయి. తాజాగా ఈ విషయంపై నటి నభా స్పందించింది. తాను సినిమాలకు దూరంగా ఉండటానికి కారణం, తనకు ఓ పెద్ద యాక్సిడెంట్ జరిగిందని తెలిపింది. ఆ ప్రమాదం కారణంగా గత ఏడాది తనకు చాలా కఠినంగా సాగిందని.. తన ఎడమ భుజానికి తీవ్రంగా గాయమైందని పేర్కొంది. మల్టీపుల్ బోన్ ఫ్రాక్చర్ జరిగాయి.అంతే కాకుండా కొన్ని కంప్లికేటెడ్ సర్జరీలు జరిగాయి అని నభా నటేష్ తెలిపారు.యాక్సిడెంట్ జరిగినప్పుడు తన మానసికి పరిస్థితి ఎలా ఉందో వివరించింది. చాలా సర్జరీలు జరిగాయని, ఊహించని శారీరక మానసిక బాధను అనుభవించిందని తెలిపింది. కెరీర్ చాలా పీక్స్‌లో ఉన్నప్పుడే ప్రమాదానికి గురవ్వడం జరిగింది. ఓ రకమైన మైండ్ సెట్ లోకి వెళ్ళిపోయానని తను పేర్కొంది. గాయం నుంచి కోలుకోని మళ్లీ సినిమాలు చేయడం అంత సులువైన విషయం కాదని నభా నటేష్ పేర్కొన్నారు.అయితే తను ప్రమాదం నుంచి తేరుకొని మళ్ళీ తెరపైన అంతే ఎనర్జిటిక్ గా కనిపించడం చాలా గొప్ప విషయంగా చెప్పుకోవచ్చు. నభా నటేష్ ఫిట్‌నెస్ సాధించి %-%డార్లింగ్%-% అనే చిత్రంతో రీ ఎంట్రీ ఇవ్వనుంది. ఈ నెల 19 న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇది తనకు సెకండ్ ఇన్నింగ్స్ లాంటిది. ఏదైన ప్రమాదం జరిగినప్పుడు కుంగి పోకుండా నభా నటేష్ తేరుకున్నతీరు చాలా మందికి స్ఫూర్తినిస్తుంది. %-%శభాష్ నభా నటేష్ తన పట్టుదల, అంకిత భావంతో ఆమె అనుకున్నది సాధించింది.

# భైరవుడు వచ్చేశాడు..

## శివరాజ్ కుమార్ కొత్త సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్




'సప్త సాగరాలు దాటి సైడ్-ఏ' 'సప్త సాగరాలు దాటి సైడ్-బీ' ) సినిమాలతో మంచి విజయాలను అందుకున్నాడు కన్నడ దర్శకుడు హేమంత్ రావు. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్‌తో హేమంత్ సినిమా చేయబోతున్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలను హేమంత్ రావు నిజం చేస్తూ.. శివరాజ్ కుమార్‌తో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సినిమాకు భైరవనకొనే పాటా  అనే టైటిల్‌ను అనౌన్స్ చేశాడు దర్శకుడు హేమంత్ రావు.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్ గమనిస్తే.. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రానుండగా.. శివరాజ్ కుమార్ యోధుడిగా కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాను వైశాక్ జే ఫిలి బ్యానర్‌పై వైశాక్ జే గౌడ నిర్మిస్తున్నారు.

# టాలీవుడ్ నటుడు అరవింద్ కృష్ణకు అరుదైన గుర్తింపు



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ అరవింద్ కృష్ణ హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ముందుకెళ్తున్నాడు. ఆలస్యం అమృతం, ఇట్స్ మై లవ్ స్టోరీ, ఆంధ్రాపోరీ, ప్రేమమ్, రామారావు ఆన్ డ్యూటీ సినిమాలతో తెలుగులో మంచి ఫాలోయింగ్ తెచ్చుకున్నాడు. సుకు పూర్వజ్ దర్శకత్వంలో ఏ మాస్టర్ పీస్ సినిమా చేస్తున్నాడు అరవింద్ కృష్ణ.వీగన్ లైఫ్ స్టైల్‌తో తరచూ వార్తల్లో నిలిచే అరవింద్ కృష్ణకు అరుదైన గుర్తింపు లభించింది. ఈ యంగ్ టాలెంటెడ్ యాక్టర్ వీగన్ వాయిస్ ఆఫ్ ఇండియా పురస్కారాన్ని అందుకున్నాడు. అరవింద్ కృష్ణ రెండేళ్లుగా వీగనరీ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు. రీసెంట్‌గా ముంబైలో జరిగిన వీగన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నాడు. బాలీవుడ్ భామ జాక్వెలిన్ ఫెర్నాండేజ్ ఆ కాన్‌క్లేవ్‌లో ప్యానలిస్టుగా వ్యవహరించింది. ఈవెంట్‌లో అరవింద్ కృష్ణను వీగన్ వాయిస్ ఆఫ్ ఇండియా పురస్కారంతో సత్కరించారు.ఈ సందర్భంగా అరవింద్ కృష్ణ మాట్లాడుతూ.. వీగనిజమ్ నేను నమ్మే సిద్ధాంతం అన్నాడు. ఈ పురస్కారాన్ని బాధ్యతతో స్వీకరిస్తున్నా. నేను నమ్మిన సిద్ధాంతాన్ని ఇష్టంగా, సమర్థవంతంగా ఆచరించేందుకు, నలుగురికి పంచేందుకు ఈ అవార్డు నాలో బలమైన స్ఫూర్తిని నింపుతోందన్నాడు. నటుడిగా, అథ్లెట్‌గా, వీగనిజాన్ని ఫాలో అవుతున్న అరవింద్ కృష్ణ.. వీగనిజమ్ వల్ల అథ్లెట్‌గా, యాక్టర్‌గా మరింత యాక్టివ్‌గా ఉంటున్నానంటున్నాడు అరవింద్ కృష్ణ.వీగనిజం తనకు అన్ని విధాలా ఉపయోగపడుతుందని, తన శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ అందుతున్నాయన్నాడు. ఇదివరకటితో పోలిస్తే తాను శ్వాసించే విధానంలోనూ మార్పు స్పష్టంగా కనిపిస్తుందని.. మంచి ఆలోచన చేయగలుగుతున్నానన్నాడు.  దీని వల్ల కథలను ఎంపిక చేసుకోవడం కూడా సులభమవుతుందని చెప్పుకొచ్చాడు అరవింద్ కృష్ణ.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613